దళితుల భూములను అప్పగించండి



సొసైటీ భూముల వద్దకు ర్యాలీగా వెళుతున్న ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సభ్యులు

మండవల్లి: దళితుల భూములను అప్పగించి లీజు చెల్లించాలని, లేకుంటే ఆందోళన చేపడతామని ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. సింగనపూడిలో సొసైటీ భూముల వద్దకు ర్యాలీగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. లీజు ఇవ్వకుండా అక్రమంగా అనుభవిస్తున్న లీజుదారులు తమ భూమి నుంచి వైదొలగాలని హెచ్చరించారు.

విద్యాసామగ్రి పంపిణీ



కిట్లను చూపుతున్న విద్యార్థులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెయ్యేరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులకు సోమవారం విద్యాసామగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు సీహెచ్ చక్రధర్ పాఠశాలలోని విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ప్రకారం సామగ్రితో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు చక్రధర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యూనీఫాం ధరించడంతో పాటు పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలతో హాజరు కావాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు సైతం శ్రద్ధ చూపి పిల్లలను పాఠశాలకు పంపాలని కోరారు.

నిత్యావసరాలు అందజేత



నిత్యావసర వస్తువులు అందజేస్తున్న టీం సభ్యులు

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి అంబేడ్కర్‌నగర్ కాలనీకి చెందిన బొజ్జ రాఘవమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. సమాచారం తెలుసుకున్న 'మేము సైతం టీం' నిర్వాహకుడు మొవ్వ ఫణీంద్ర తన పుట్టినరోజు సందర్భంగా రాఘవమ్మకు నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నిమ్మగడ్డ భిక్షాలు, దాకరం సర్పంచ్ జాస్తి రాజా, బాపట్ల సుధీర్, సందీప్‌కుమార్, గుడిపూడి ఇస్రాయేల్, భూపతి రవీంద్ర, విజయసాగర్, నందీశ్వరరావు పాల్గొన్నారు.

కైకలూరులో జాబ్‌మేళా

కైకలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు 126 మంది హాజరుకాగా వివిధ ఉద్యోగాలకు సంబంధించి 38 మంది ఎంపికయ్యారు. మరో 16 మందిని రెండో విడత ఇంటర్వ్యూకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎన్.జితేంద్రబాబు తెలిపారు. జాబ్‌మేళాలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శాంతి, అధ్యాపకుడు కె.రవిచంద్ర, ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్, 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీ



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ

కైకలూరు: కైకలూరులో నిర్మిస్తున్న 'అంబేడ్కర్-జీఎంసీ బాలయోగి' భవన నిర్మాణాన్ని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఆరాధ్య దైవమైన అంబేడ్కర్, అదేవిధంగా సమర్థవంతమైన లోక్‌సభ స్పీకర్‌గా పేరు తెచ్చుకున్న జీఎంసీ బాలయోగి పేరిట భవన నిర్మాణం చేపట్టడం హర్షణీయమన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంకితభావంతో పనిచేస్తే అన్ని చోట్లా గౌరవం



సూర్యప్రకాశరావు దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ అడవి కృష్ణ

కైకలూరు: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే అన్ని చోట్లా గౌరవింపబడతారని ఎంపీపీ, వైస్ ఎంపీపీ అడవి కృష్ణ, మంగినేని రామకృష్ణ పేర్కొన్నారు. కైకలూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ వైవీఎస్ఆర్ ఎస్.సూర్యప్రకాశరావు, ఈఓపీఆర్డీ పీవీఎస్ఆర్‌కే కొండలరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగింది. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం



వేమవరప్పాడులో బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం చంద్రశేఖర్‌కు సన్మానం

కైకలూరు: గ్రామ స్థాయిలో సేవలు అందించి సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వివిధ శాఖల సిబ్బందికి వేమవరప్పాడు గ్రామస్తులు సోమవారం సచివాలయంలో సన్మానం చేశారు. గ్రామంలో హెచ్‌ఎం చిట్టూరి చంద్రశేఖర్, ఏఎన్ఎం సమర్పణ, వెల్ఫేర్ అసిస్టెంట్ మేఘన, ఇంజినీరింగ్ అసిస్టెంటు సంధ్య దయానా, అగ్రికల్చర్ అసిస్టెంటు గోపీనాథ్ ఇలా 11 మంది సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో బోడావుల గోవర్ధనరావు, జగదీష్, మాజీ సర్పంచ్ లక్ష్మీనృసింహస్వామి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

లాము సునీల సేవలు అభినందనీయం

గుడివాడ టౌన్: ఉపాధ్యాయురాలుగా లాము సునీల విద్యార్థులకు చేసిన సేవలు అభినందనీయం అని ఆంధ్ర నలంద హైస్కూల్ హెచ్‌ఎం పి. లక్ష్మీ స్రవంతి అన్నారు. సోమవారం స్థానిక నలంద మున్సిపల్ హైస్కూల్లో సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా, వివిధ పాఠశాలల్లో 32 సంవత్సరాలు సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న సునీల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాదరహిత, సేవాతత్పరిత ఉపాధ్యాయురాలిగా ఆమె సేవలందించారన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల హెచ్‌ఎంలు లక్ష్మీ నర్సమాంబ, షేక్ జానీసాహెబ్, వై. శ్రీనివాసరావు, ప్రమీలారాణి, సంధ్య, యూటీఎఫ్ , ఏపీటీఎఫ్, ఎస్టీయూ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వెంపటి సైమన్ మిత్రబృందం, అభిమానులు, పుర ప్రముఖులు, పలువురు వైఎస్సా సీపీ నాయకులు పంచకర్ల వెంకట్, చుండూరి శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు సునీలను అభినందించారు.

ఘనంగా వెంకటేశ్వరుని ప్రత్యేక కల్యాణం



గుడ్లవల్లేరు: డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి ప్రత్యేక కల్యాణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన సతీమణి పురిటిపాటి సుధారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు, బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనం వద్దు



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యురాలు

ముదినేపల్లి రూరల్: మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలను డీగ్రేడ్ చేసి హైస్కూళ్లలో విలీనం చేయడం తగదని ప్రాథమికోన్నత పాఠశాలలను యథావిధిగా కొనసాగించాలని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ కోరారు. ఈ మేరకు ఏలూరులో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని యూపీ పాఠశాలలను దూరంగా ఉన్న హైస్కూళ్లలో విలీనం చేయడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. డీగ్రేడ్ చేసిన పాఠశాలల నుంచి హైస్కూళ్లకు వెళ్లేందుకు 5 నుంచి 9 కిలోమీటర్ల దూరం ఉండడంతో విద్యను మధ్యలోనే ఆపివేయడమో లేదా ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు చెల్లించి చేరాల్సి రావడమో జరుగుతుందన్నారు. ప్రస్తుత విలీన నిర్ణయంతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. మండలంలోని యూపీ స్కూళ్లను యథావిధిగా కొనసాగించాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గంటా సంధ్య, పార్టీ సీనియర్ నాయకుడు ఈడే వెంకటేశ్వరరావు ఉన్నారు.

కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

కైకలూరు: కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. కైకలూరు మండలం శృంగవరప్పాడులో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కొల్లేరు సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుందనే నిర్దిష్టమైన గడువు తాను చెప్పలేనన్నారు. కొల్లేరు సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ చెప్పారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లగానే, మానవతా దృక్పథంతో కొల్లేరు ప్రజల సమస్యకు పరిష్కారం చూపుదామని భరోసా కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కొల్లేరు సమస్య అనే చిక్కుముడిని ఒక్కొక్కటిగా విప్పుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్‌మెంట్ కమిటీ(సీఈసీ) ప్రతినిధులు కూడా సానుకూలంగానే నివేదిక సమర్పిస్తారని ఆశిస్తున్నామన్నారు. అనంతరం కొల్లేరు ప్రాంత ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. కొల్లేటికోట పెద్దింట్లమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ అడవి కృష్ణ, వడ్డీ సాధికారిత రాష్ట్ర కన్వీనర్ బలే ఏసురాజు, రాష్ట్ర చేపల రైతు సంఘ అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఏర్పాటు నిలుపుదల చేయాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు

మండవల్లి: పేదల ఇళ్ల స్థలాల్లో పోలీస్ స్టేషన్ ఏర్పాటు నిలుపదల చేయాలని, మెరక చేసి తమ భూములు తమకు అప్పగించాలని కోరుతూ లబ్ధిదారులు చేస్తున్న ధర్నా సోమవారం ఏడో రోజుకు చేరింది. కార్యక్రమంలో జి.పద్మ, వై సింహాచలం, వై.సూర్యం, రాజ్యలక్ష్మి, పద్మమ్మ, సోవమ్మ, నాగమణి, వెంకటేశ్వరమ్మ, చింతామణి తదితరులు పాల్గొన్నారు.

నీటి మడుగు పక్కన ప్రభుత్వ కార్యాలయాలు



ప్రభుత్వ కార్యాలయాల వద్ద గుంతలో నిలచిన వర్షం నీరు

మండవల్లి: మండవల్లిలో ప్రభుత్వ కార్యాలయాలు నీటి మడుగు పక్కన ఉన్నాయి. తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయశాఖ, ఎంఈఓ తదితర కార్యాలయాలన్నీ ఒకే ప్రదేశంలో పక్కపక్కనే ఉన్నాయి. వీటి సమీపంలోనే ఉన్న పెద్ద గుంతల కారణంగా అక్కడ ఇటీవల కురిసిన వర్షం నీరు నిలచి చెరువును తలపిస్తోంది. ఎప్పుడు వర్షం పడినా ఈ గుంత నిండటం, వర్షం నీరు నిలవడం పరిపాటిగా మారింది. వర్షం నీరు నిలచిన గుంత కారణంగా ఆయా కార్యాలయాకు చెందిన అధికారులు, సిబ్బంది, కార్యాలయాలకు వచ్చే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడకు అవార్డుల పంట

గుడివాడ టౌన్: రోటరీక్లబ్ ఆఫ్ గుడివాడ 2024-25 సంవత్సరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా స్థాయిలో 20 అవార్డులు అందుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు టి.ఎస్. రాజశేఖర్, కిరణ్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక జి.వి. పూర్ణచంద్రరావు హాల్లో సాధించిన అవార్డులను విలేకరులకు ప్రదర్శించారు. ఉత్తమ అధ్యక్షుడు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ క్లబ్, గవర్నర్ ఎక్సలెన్స్ అవార్డు, పోలియోప్లస్ సొసైటీ చాంపియన్ క్లబ్, అత్యధిక విరాళం ఇచ్చిన క్లబ్, సభ్యత్వం పెంపు అవార్డు, రక్తదాన శిబిరం నిర్వహణ తదితర 20 రకాల అవార్డులు లభించడం గర్వకారణం అన్నారు.

గుడివాడలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు



గుడివాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్

గుడివాడ టౌన్: గ్రామీణ వైద్యానికి పునాదిగా నిలిచిన గుడివాడలో వైద్య సేవలు దినదినాభివృద్ధి చెందుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే స్థాయికి ఎదగడం శుభ పరిణామం. ప్రముఖ వైద్యులు డాక్టర్ అట్లూరి వీర రాఘవయ్య, డాక్టర్ టి. లక్ష్మీ పెరుమాళ్లు, డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, డాక్టర్ అడుసుమిల్లి నారాయణ రావు, డాక్టర్ దిట్టకవి శ్రీరాములు, డాక్టర్ బలుసు రంగారావు వంటి ప్రముఖ వైద్యులు గుడివాడలో వైద్యసేవలను ప్రారంభించి దశాబ్దాలుగా వైద్య సేవలందించారు. పై వైద్యులందరూ కలిసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు (ఐఎంఏ) 1964లో సత్యనారాయణపురంలో ఏర్పాటు చేశారు. వైద్యులందరూ అక్కడ ల్యాబ్ ఏర్పాటు చేసి రక్త పరీక్షలు, ఎక్స్‌రే వంటి సేవలను వినియోగించడంతో ఐఎంఏ సేవలు ప్రారంభమయ్యాయి. దశరథరామయ్య అనే సాంకేతిక నిపుణులు పరీక్షలు నిర్వహించేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రముఖ వైద్యులు తమ వైద్య వృత్తిలో నైపుణ్యాలను పెంచుకుంటూ తదనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం గుడివాడ పట్టణానికి అందుబాటులోకి తెచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైద్యశాలలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. సాధారణ వైద్య పరీక్షల నుంచి ఎంఆర్ఐ స్కాన్, సిటి స్కాన్ వంటి అధునాతన వైద్య పరీక్ష పరికరాలను అందుబాటులోకి తెచ్చి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారు.

నేడు, రేపు ఉచిత దంత వైద్యశిబిరం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవాల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఇమ్రాన్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.విజయసారథి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్న ఇమ్రాన్‌ను ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఉన్నతాధికారులు నియమించారు.

కూటమి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని ధర్నా



గుడివాడ టౌన్: గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే టిడ్కో గృహాల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడంలేదని టిడ్కో కాలనీ వాసులు ఆరోపించారు. సోమవారం కాలనీలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ధర్నా చేశారు. తనను గెలిపిస్తే ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా బ్యాంకులో చెల్లించాల్సిన మొత్తాలను తానే స్వయంగా చెల్లిస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఎమ్మెల్యేగా గెలిచి వెనిగండ్ల రాము ఏడాది పూర్తయినా పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ తమ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల తొమ్మిదో తేదీన భారీ ధర్నాకు దిగుతామన్నారు. కార్యక్రమంలో టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ, ఉపాధ్యక్షులు జి. శాంతారావు, సభ్యులు రంగారావు, లక్ష్మి, నాగరత్నకుమారి, కీర్తి, సత్యవతి, షేక్ మెహబూబ్, లలిత, ఉమ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు దరఖాస్తులు

గుడివాడ టౌన్: పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఏడు దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ తెలిపారు. టిడ్కో కాలనీలో చెత్త తొలగించాలంటూ ఎం. రామకృష్ణ, కాలనీ ప్లాట్లు రిజిస్ట్రేషన్ చెయ్యాలంటూ బి. వెంకటలక్ష్మి, సీహెచ్ మణి, బి రాధాకృష్ణలు, సీసీ రోడ్ ఏర్పాటు చెయ్యాలంటూ 13వ వార్డుకు చెందిన వైవీ సాయిశివరావు, ఇంటిపన్ను తగ్గించాలంటూ జి.రవిచంద్ కుమార్, టి. రాజేశ్వరి, యు.అరుణ దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యోపకరణాలు అందజేత

పామర్రు: విద్యార్థులకు దాత అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకుని ఉన్నతులుగా ఎదగాలని పామర్రు సీఐ సుభాకర్ పేర్కొన్నారు. స్థానిక రావి హరి గోపాల్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల్లోని విద్యార్థులకు దాత నాగేంద్రరావు విద్యోపకరణాలను సోమవారం అందజేశారు. సీఐ మాట్లాడుతూ విద్య విలువను తెలుసుకుని దాని సాధన కోసం కృషి చేయాలన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఎస్.వెంకటరత్నాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరుని ప్రత్యేక కల్యాణం



గుడ్లవల్లేరు: డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి ప్రత్యేక కల్యాణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన సతీమణి పురిటిపాటి సుధారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు, బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడకు అవార్డుల పంట

గుడివాడ టౌన్: రోటరీక్లబ్ ఆఫ్ గుడివాడ 2024–25 సంవత్సరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లా స్థాయిలో 20 అవార్డులు అందుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు టి.ఎస్. రాజశేఖర్, కిరణ్‌బాబు తెలిపారు. సోమవారం స్థానిక జి.వి. పూర్ణచంద్రరావు హాల్లో సాధించిన అవార్డులను విలేకరులకు ప్రదర్శించారు. ఉత్తమ అధ్యక్షుడు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ క్లబ్, గవర్నర్ ఎక్సలెన్ అవార్డు, పోలియోప్లస్ సొసైటీ చాంపియన్ క్లబ్, అత్యధిక విరాళం ఇచ్చిన క్లబ్, సభ్యత్వం పెంపు అవార్డు, రక్తదాన శిబిరం నిర్వహణ తదితర 20 రకాల అవార్డులు లభించడం గర్వకారణం అన్నారు.

కార్యదర్శి రమణను ఆదర్శంగా తీసుకోవాలి



పమిడిముక్కల: వృత్తి పట్ల అంకిత భావంతో, నిజాయితీగా సేవలందించిన కార్యదర్శి తాళ్లూరి వెంకటరమణను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ఉద్యోగులకు సూచించారు. చోరగుడిలోని కల్యాణ మండపంలో కార్యదర్శి తాళ్లూరి వెంకటరమణ ఉద్యోగ విరమణ సభలో పాల్గొని రమణ దంపతులను సత్కరించారు. చోరగుడికి రాష్ట్రంలో ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కడం రమణ పనితీరుకు నిదర్శనమన్నారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, చోరగుడి గ్రామస్తులు రమణ దంపతులను సత్కరించారు. ఎంపీటీసీ సభ్యుడు మర్రి దుర్గారావు ఆధ్వర్యంలో రమణను, సర్పంచ్ కందిమళ్ల పూర్ణకుమారి దంపతులను, సచివాలయ ఉద్యోగులను సత్కరించారు. సర్పంచ్ పూర్ణకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరామరాజు, ఈఓఆర్డీ వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లాము సునీల సేవలు అభినందనీయం

గుడివాడ టౌన్: ఉపాధ్యాయురాలుగా లాము సునీల విద్యార్థులకు చేసిన సేవలు అభినందనీయం అని ఆంధ్ర నలంద హైస్కూల్ హెచ్ఎం పి. లక్ష్మి ప్రవంతి అన్నారు. సోమవారం స్థానిక నలంద మున్సిపల్ హైస్కూల్లో సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా, వివిధ పాఠశాలల్లో 32 సంవత్సరాలు సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్న సునీల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాదరహిత, సేవాతత్పరిత ఉపాధ్యాయురాలిగా ఆమె సేవలందించారన్నారు. కార్యక్రమంలో పలు పాఠశాలల హెచ్ఎంలు లక్ష్మీ నర్సమాంబ, షేక్ జానీసాహెబ్, వై. శ్రీనివాసరావు, ప్రమీలారాణి, సంధ్య, యూటీఎఫ్ , ఏపీటీఎఫ్, ఎస్టీయూ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. వెంపటి సైమన్ మిత్రబృందం, అభిమానులు, పుర ప్రముఖులు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పంచకర్ల వెంకట్, చుండూరి శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాల మహానాడు నాయకులు సునీలను అభినందించారు.

విల్సన్ లేని లోటు తీరనిది

పామర్రు: ముళ్లపూడి విల్సన్ మృతి పార్టీకి తీరని లోటు అని సీపీఎం కృష్ణాజిల్లా మాజీ కార్యదర్శి బీఆర్ తులసీరావు పేర్కొన్నారు. స్థానిక చాట్లవానిపురంలో ముళ్లపూడి విల్సన్ సంస్మరణ సభను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తులసీరావు విచ్చేసి మాట్లాడారు. వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాల్లో పామర్రు రైతు మిల్లు కార్మికుల పోరాటంలో విల్సన్ రాజీలేని పోరాటం చేశారన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఒడుగు గంగాధర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి నరసింహారావు, సీహెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి నాట్లు ప్రారంభం

మొవ్వ: వాతావరణం అనుకూలంగా ఉండటంతో మండలంలో సోమవారం నుంచి వరి నాట్లు ప్రారంభమయ్యాయి. వరి నారు లాగి నాటు వేసినందుకు ప్రారంభంలోనే ఎకరానికి రూ.4 వేల నుంచి రూ.5 వేలు వరకు కూలీలు డిమాండ్ చేస్తున్నట్లు రైతులు తెలిపారు. మండలంలోని పెదసనగల్లు ,భట్లపెనుమర్రు, అయ్యంకి, కూచిపూడి, కొండవరం, మొవ్వ, నిడుమోలు తదితర ప్రాంతాల్లో నారేతలను ప్రారంభించారు.

ఎమ్మార్పీఎస్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

గుడ్లవల్లేరు: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పుట్టినరోజుతో పాటు ఆ సంఘ ఆవిర్భావ దినోత్సవం ఈ నెల 7వ తేదీన జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు జలదంకి నరసింగరావు మాదిగ కోరారు. గుడ్లవల్లేరు మండల నాయకుడు బుల్లా త్యాగరాజు మాదిగ ఆధ్వర్యంలో డోకిపర్రు, శేరీ కల్వపూడిలో సోమవారం ఆయన పర్యటించి బాబూ జగజ్జీవనరామ్ విగ్రహాలకు నివాళులర్పించారు.

ఇసుక అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోరు?

ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి



తహసీల్దార్ కుసుమకుమారిని ప్రశ్నిస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి

తోట్లవల్లూరు: ఇసుక అక్రమరవాణాను ఎందుకు అడ్డుకోవటం లేదని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అధికారులను ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం వాడీ వేడిగా జరిగింది. ఈ సందర్భంగా రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డితో కలిసి రెవెన్యూ, విద్య, వైద్యం, పశువైద్యం, వెలుగు, ఇరిగేషన్, డ్రెయినేజీ, ఎక్సైజ్, ఐసీడీఎస్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, వ్యవసాయ, ఉద్యాన శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఇసుక తవ్వకాలు నిలుపుదల చేశామని మైకుల్లో ప్రచారం చేసినా, ఇసుక రవాణ ఎలా జరుగుతోందని ఎంపీపీ రాజామణి తహసీల్దార్ కుసుమకుమారిని ప్రశ్నించారు. ట్రాక్టర్లను నిలిపివేసి లారీలకు మాత్రమే ఎలా అవకాశం ఇస్తారన్నారు. రుతుపవనాల రాక నేపథ్యంలో గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకనుగుణంగా ఇసుక తవ్వకాలను నిలుపుదల చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. నార్తువల్లూరు, రొయ్యూరు స్టాక్ పాయింట్లలో ఇసుక మాత్రమే లారీలలో రవాణా జరుగుతోందన్నారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ అవసరాలకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి అధికారులకు సూచించారు. పశువైద్య సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉండి మూగజీవాల వైద్యసేవలకు ఇబ్బంది లేకుండా చూడాలని పెనమకూరు ఎంపీటీసీ సభ్యుడు మధుబాబు కోరారు. ఎంపీడీఓ రవికాంత్, వైస్ ఎంపీపీలు మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, శివారెడ్డి, ఏఓ శ్రీదేవి, ఎంఈఓలు వెంకటేశ్వరరావు, సురేష్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈలు పాల్గొన్నారు.

ఆత్మహత్యే శరణ్యం

గురివిందపల్లి గ్రామంలో నిర్మించిన పంచాయతీ కార్యాలయం, బస్‌షెల్టర్ నిర్మాణానికి సంబంధించి తనకు బిల్లులు రావాల్సి ఉందని వైఎస్సార్ సీపీకి చెందిన సర్పంచ్ ఉమ్మడిశెట్టి ఉదయభాస్కర్ పంచాయతీరాజ్ ఏఈఈ శరాబందిరాజు దృష్టికి తీసుకొచ్చారు. తనకు బిల్లులు మంజూరు చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని జేబులో నుంచి పెట్రోల్ బాటిల్ తీయటంతో సభలో ఒక్కసారిగా కలకలం రేగింది. వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, కనకవల్లి సర్పంచ్ పెనమకూరి నరసింహాశర్మ ఉదయభాస్కర్‌ను వారించి బాటిల్ లాక్కున్నారు.

ఉపాధ్యాయుల సేవలు నిరుపమానం



విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం, తదితరులు

పామర్రు: విద్యార్థులకు ఉత్తమమైన బోధన చేసి రిటైర్ అయిన ఉపాధ్యాయుల సేవలు నిరుపమానమని హైస్కూల్ హెచ్ఎం టీ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కేఆర్‌ఆర్ జెడ్పీ హైస్కూల్లో రావి లక్ష్మీకుమారి, ఎండూరి సంధ్యారాణి బైలాజికల్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ సోమవారం రిటైర్ అయ్యారన్నారు. వీరి సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం రిటైర్ అయిన వారిని సన్మానించారు. ఘంటసాల కళాపీఠం అధ్యక్షులు కాటూరి వెంకటమురళీకృష్ణ, గౌరవాధ్యక్షులు పాండురంగారావు, నాగ మహేశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం



కుమ్మమూరు చానల్ డీపీని ప్రారంభించిన ఎమ్మెల్యే కుమార్‌రాజా

తోట్లవల్లూరు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. స్థానిక బందరు కాలువ వంతెన వద్ద కుమ్మమూరు చానల్ డీపీని ఆయన సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. డీపీ నిర్మాణానికి ఇంకా అనుమతులు రానప్పటికీ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంఘం అధ్యక్షుడు రామినేని వెంకటరామారావు రూ.4.50 లక్షలతో నిర్మించటం అభినందనీయమని కుమార్‌రాజా తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతోందన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్, తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు రామినేని కుటుంబయ్య, ఇరిగేషన్ డీఈఈ అపర్ణ, ఏఈఈ నాగబాబు, నాయకులు రేణుకారావు, చింతపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నీటి ప్రవాహానికి అడ్డులేకుండా చర్యలు

పమిడిముక్కల: కాలువల్లో సాగునీటి ప్రవాహానికి అడ్డులేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఫత్తేలంక వద్ద బందర్ కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను సోమవారం పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటుకాడ తొలగింపు చేపట్టాలని, మేట వేసిన చోట పూడికతీయాలని పేర్కొన్నారు. పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నరేష్, మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాఠశాల్లో ఆహ్లాదకర వాతావరణం ఉండాలి



ప్రదర్శన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 బాలాజీ

గుడివాడ టౌన్: విద్యార్థులు పాఠశాలకు రావాలంటే ఆహ్లాదకర వాతావరణం ఉండాలని ఎంఈఓ–2 జి. బాలాజీ అన్నారు. సోమవారం స్థానిక ఇందిరానగర్ కాలనీ మోడల్ ప్రైమరీ పాఠశాల్లో మోడల్ స్కూల్ ఫౌండేషన్‌లో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పాఠశాలకు రావడంపై శ్రద్ధ పెరిగేలా ఇక్కడ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పిల్లల మానసిక స్థితి, శారీరక దృఢత్వం, గణిత పరిజ్ఞానం తదితర విషయాలపై అవగాహన కల్పించేందుకు ఇక్కడ ప్రత్యక్ష ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. అన్ని విషయాలు వివరించేలా పాఠశాల ఉపాధ్యాయులు చక్కని ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గుడివాడలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు



గుడివాడలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు

గుడివాడ టౌన్: గ్రామీణ వైద్యానికి పునాదిగా నిలిచిన గుడివాడలో వైద్య సేవలు దినదినాభివృద్ధి చెందుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యాన్ని అందించే స్థాయికి ఎదగడం శుభ పరిణామం. ప్రముఖ వైద్యులు డాక్టర్ అట్లూరి వీర రాఘవయ్య, డాక్టర్ టి. లక్ష్మీ పెరుమాళ్లు, డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు, డాక్టర్ అడుసుమిల్లి నారాయణరావు, డాక్టర్ దిట్టకవి శ్రీరాములు, డాక్టర్ బలుసు రంగారావు వంటి ప్రముఖ వైద్యులు గుడివాడలో వైద్యసేవలను ప్రారంభించి దశాబ్దాలుగా వైద్య సేవలందించారు. పై వైద్యులందరూ కలిసి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలు (ఐఎంఏ) 1964లో సత్యనారాయణపురంలో ఏర్పాటు చేశారు. వైద్యులందరూ అక్కడ ల్యాబ్ ఏర్పాటు చేసి రక్త పరీక్షలు, ఎక్స్‌రే వంటి సేవలను వినియోగించడంతో ఐఎంఏ సేవలు ప్రారంభమయ్యాయి. దరరథరామయ్య అనే సాంకేతిక నిపుణులు పరీక్షలు నిర్వహించేవారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రముఖ వైద్యులు తమ వైద్య వృత్తిలో నైపుణ్యాలను పెంచుకుంటూ తదనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం గుడివాడ పట్టణానికి అందుబాటులోకి తెచ్చారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైద్యశాలలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. సాధారణ వైద్య పరీక్షల నుంచి ఎంఆర్ఐ స్కాన్, సిటి స్కాన్ వంటి అధునాతన వైద్య పరీక్ష పరికరాలను అందుబాటులోకి తెచ్చి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్నారు.

నేడు, రేపు ఉచిత దంత వైద్యశిబిరం

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండలం సింగలూరు భాగ్య విదాత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళ, బుధవారాల్లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ ట్రస్ట్ అధినేత డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. కార్యక్రమాన్ని గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల రజతోత్సవాల్లో భాగంగా సింగలూరు బండారు బ్రహ్మారావు, సీతామహాలక్ష్మి మెమోరియల్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఇమ్రాన్

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.విజయ సారథి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉన్న ఇమ్రాన్‌ను ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఉన్నతాధికారులు నియమించారు.